**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం: ఈ రోజు హైదరాబాదు ఎంబి భవన్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో సిపిఐ(ఎం) ఆంధ్రప్రదేశ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు విడుదల చేసిన నోట్‌ను ప్రచురణార్థం పంపుతున్నాము.

R. [signature]
(ఆర్ లక్ష్మయ్య)
ఆఫీస్ కార్యదర్శి

# మళ్ళీ "బ్యాంకు" పాలన

తేది : 18.09.2015

(1) భారత దేశంలో పరిశ్రమ/ వ్యాపారం ఏర్పాటు చేయడానికి అనువైన రాష్ట్రాల్లో 71.14 శాతం స్కోర్‌తో మొదటిదిగా గుజరాత్ ఉండగా, 70.12 స్కోర్‌తో రెండవదిగా ఆంధ్రప్రదేశ్ ఉందని ప్రపంచబ్యాంకు కితాబునిచ్చింది. "అసెస్‌మెంట్ ఆఫ్ స్టేట్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ బిజినెస్ రిఫామ్స్" (వివిధ రాష్ట్రాల వ్యాపార సంబంధ సంస్కరణల మదింపు నివేదిక)ను సెప్టెంబర్ 14న విడుదల చేశారు.

(2) ఈ నివేదికను (1) మేక్ ఇన్ ఇండియా, (2) ప్రపంచ బ్యాంకు, (3) కె.పి.యం.జి. సంస్థ, (4) సి.ఐ.ఐ, (5) ఫిక్కీ సంయుక్తంగా రూపొందించినట్లు ప్రకటించారు. కీలకపాత్ర ప్రపంచబ్యాంకుదే.

(3) కొత్త పరిశ్రమలు / వ్యాపారం ఏర్పాటు పేరిట కార్మికవర్గం మీద, కార్మిక చట్టాలపై ఈ నివేదికలో తీవ్రమైన దాడి చేసారు. అలాగే కార్పొరేట్లపై వివిధ రకాల పన్నులను తగ్గించేందుకు సూచనలు చేసారు. భారతదేశంలో పెట్టుబడులు పెట్టేవారికి, వ్యాపారులకు ప్రభుత్వ నియంత్రణ పెద్ద భారంగా వుందని ప్రపంచబ్యాంకు కంట్రీ డైరెక్టర్ "ఒనో రుల్" తన ముందు మాటలో వాపోయారు.

(4) ఇంకా చేపట్టాల్సిన సంస్కరణల్లో మొదటి 10 అంశాలను పేర్కొన్నారు. అందులో గ్రాట్యుటీ, కనీస వేతనాలు, షాప్ & ఎస్టాబ్లిష్మెంట్, పేమెంట్ ఆఫ్ వేజెస్, సమాన పనికి సమాన వేతనం, బోనస్ లాంటి చట్టాల అమలుకై జరిగే తనిఖీలను సంస్కరించాలని పేర్కొన్నారు. అంటే కార్మిక సంక్షేమంపై తనిఖీలు ఎత్తివేసి పెట్టుబడిదారులకు అనుకూలంగా వారిని ప్రోత్సహించాలని నివేదిక పేర్కొన్నది. (పేజి 16, పేరా 2.33)

(5) భూములకు సంబంధించి కార్పొరేట్లకు చౌకగా ఇవ్వడానికి "ల్యాండ్‌బ్యాంక్ అవైలబులిటీ" ఆన్‌లైన్‌లో ఉండాలని పేర్కొన్నది. జిఐఎస్ విధానం ద్వారా దీనిని అమలు చేయాలన్నది. (పేజి 17) (రైతుల దగ్గర బలవంతంగా భూసేకరణ దీనికోసమేనన్నమాట)

(6) దేశంలో పరిశ్రమలకు, వ్యాపారానికి భూమి లభ్యత ఒక పెద్ద ఆటంకంగా వుందని నివేదిక వాపోయింది. అవసరానికి మించి సేకరించిన భూములు, ఖాళీగా ఉన్న ఎస్ఇజెడ్‌లు గురించి మాత్రం ఆ నివేదిక పరిగణలోకి తీసుకోలేదు. (పేజి 28, పేరా 3.2.1)

(7) భూమి కేటాయింపు, నిర్మాణ అనుమతుల మంజూరు విషయంలో మధ్యప్రదేశ్ మొదటి స్థానంలో వుండగా, ఏ.పి ఐదవ స్థానంలో వుంది. (పేజి 27, పేరా 3.2)

(8) ఈ ఏడాది జనవరి 1 నుండి జూన్ 30 మధ్య పారిశ్రావమిక, వ్యాపార సంస్కరణలకు సంబంధించి 98 అంశాల ప్రాతిపదికగా ప్రపంచబ్యాంకు కార్యాచరణను మదింపు చేసింది. ఇందుకోసం 285 ప్రశ్నలను రూపొందించారు. వాటికి ఆయా రాష్ట్రాలు ఇచ్చిన సమాధానాలు, ప్రస్తుతం వున్న పరిస్థితిని పరిశీలించి ర్యాంకులు నిర్ణయించినట్లు పేర్కొన్నది.

(9) సంస్కరణలు రాష్ట్ర స్థాయిలో అమలు జరగాలని, అందుకు రాష్ట్రాల స్థాయిలో ప్రభుత్వ నియంత్రణలను తగ్గించడం ముఖ్యమైన అంశంగా (ఇంపార్టెంట్ కాంపొనెంట్) పేర్కొన్నారు.

(10) దశలవారీగా రానున్న వాటిలో ఈ ప్రణాళిక మొదటిదని, ఇక ముందుముందు అనేక సిఫార్సులతో నివేదికలు వస్తాయని రిపోర్టు మొదటి పేరాలోనే స్పష్టం చేశారు. అంటే ఇక పరిశ్రమలు, వ్యాపారం పేరిట అన్ని రాష్ట్రాలమీద ప్రపంచ బ్యాంకు పెత్తనం చేస్తుందన్నమాట.

(11) సంస్కరణల ప్రభావం, దాని లబ్దిదారులైన ప్రయివేటురంగం పూర్తిగా గుర్తించేటట్లు కార్యాచరణ వుండాలని నివేదికలో వెరవకుండా చెప్పారు.

(12) మొత్తం 285 ప్రశ్నలలో కార్మిక చట్టాలు నియంత్రణలపై సంబంధించినవి 51 కాగా, మరో 61 తనిఖీలకు సంబంధించినవిగా ఉన్నాయి. అంటే మొత్తం 112 ప్రశ్నలు ఫ్యాక్టరీలు, సంస్థలకు సంబంధించినవి కావడం గమనార్హం. అంతేగాక యజమానులు చెల్లించాల్సిన పన్నులకు సంబంధించినవి 44 ప్రశ్నలున్నాయి. అంటే కార్మిక సంక్షేమానికి సంబంధించినవిగాని, యజమానుల పన్నులపై ఉన్న తనిఖీకి సంబంధించినవి గాని మొత్తం 156 ప్రశ్నలు ఉన్నాయి. అంటే సగానికి పైగా వీటిపైనే కేంద్రీకరించారు. సాధారణంగా కొత్త పరిశ్రమ లేదా వ్యాపారం ఏర్పాటుకు మౌలిక వసతులు అత్యంత కీలకమైనవి. కానీ ఇందులో కేవలం 21ప్రశ్నలపై మాత్రమే ప్రపంచ బ్యాంకు దృష్టి సారించింది.

(13) ఈ పేరుతో అన్ని రాష్ట్రాల్లో సంస్కరణల అమలు వేగాన్ని పెంచడానికి ప్రపంచ బ్యాంకు ఈ సమీక్ష ద్వారా ప్రయత్నిస్తోంది. తద్వారా మన పాలనా వ్యవహారాల్లో కూడా ప్రపంచబ్యాంకు చొరబడుతోంది. గతంలో అప్పు తీసుకున్న రాష్ట్రాలకు, అదికూడా ఆ ప్రాజెక్టు సంబంధిత శాఖలతోనే ప్రపంచబ్యాంకు వ్యవహరించేది. కానీ సంస్కరణల అమలంటూ అన్ని రాష్ట్రాల్లోని అనేక శాఖలపై పెత్తనం ఇప్పుడు ప్రారంభించింది. మన స్వతంత్రతకు, రాజ్యాంగంలో పేర్కొన్న ఫెడరల్ స్ఫూర్తికి ఇది భిన్నం.

(14) ప్రభుత్వ శాఖలు సమర్ధవంతంగా వ్యవహరించడంలేదని, సిబ్బంది తగినంతమంది లేరని, అన్ని సంస్థలను రెగ్యులర్‌గా పూర్తిస్థాయిలో తనిఖీ చేసే సామర్థ్యం లేదని ఆందోళనను వెలిబుచ్చి, పరిశ్రమలకు సొంత సర్టిఫికేట్‌తో అనుమతివ్వాలని చెప్పింది. అదేవిధంగా బాయిలర్‌లు, (ఫాక్టరీల తనిఖీలో బాయిలర్ ఇన్‌స్పెక్షన్ ఒక ముఖ్యమైన అంశం) ఇతర భద్రతకు సంబందించిన తనిఖీలు కూడా లేకుండా థర్డ్‌పార్టీ సర్టిఫికేట్ ఆధారంగా అనుమతులు మంజూరు చేయాలని చెప్పింది. (పేజి 51, పేరా 3.4.1)

(15) ఫాక్టరీ లైసెన్సులను దీర్ఘకాలం చెల్లుబాటయ్యేలా మంజూరు చేయాలని చెప్పింది. (పేజి 52)

(16) ఇప్పటికే జార్ఖండ్‌లో సొంత సర్టిఫికేట్ ఆధారంగా రెన్యువల్, రిటర్న్ అనుమతిస్తున్నారు. అంతేగాక 14 కార్మిక చట్టాలకు సంబంధించిన అన్ని తనిఖీలు ఎత్తివేసి ఐదేళ్ళకు ఒక్కసారి, ఒక్కరోజునే తనిఖీ చేసేలా విధానం రూపొందించారని ఆదర్శంగా నివేదిక శ్లాఘించింది. (పేజి 60)

(17) విద్యుత్ కనెక్షన్ ఇవ్వడానికి ముందు డిస్కాం లేదా ప్రభుత్వ అధికారులు తనిఖీలు చేయడం జరుగుతోందని ఆ పనిని కూడా థర్డ్ పార్టీకి అప్పగించాలని పేర్కొంది. (పేజి 64)

(18) చెక్‌పోస్టుల్లో ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడం కష్టమని, వ్యాపారులు ఆన్‌లైన్‌లో 'వే బిల్స్' జనరేట్ చేసి ఆన్‌లైన్‌లోనే పన్ను కట్టే విధానాన్ని అమలు చేయాలని పేర్కొంది. అప్పుడప్పుడు, అక్కడక్కడా (ర్యాండమ్‌గా) తనిఖీలు చేస్తే సరిపోతుందని సలహా ఇచ్చింది. ఇలా అయితే రవాణాకు సమయం కూడా కలిసొస్తుందని చెప్పింది. (పేజి 72)

(19) కేవలం ఫిర్యాదు వచ్చిన పరిశ్రమలు, వ్యాపారం పైన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించింది. తనిఖీ చేయడానికి ఆ శాఖ ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి పొందాలని కూడా పేర్కొంది. ఇలా అయితే ఇన్‌స్పెక్టర్లపై పనిభారం తగ్గుతుందని సలహా ఇచ్చింది. (పేజి 77, పేరా 3.7.1)

(20) కార్మిక శాఖలో 10 రకాల తనిఖీలను విడివిడిగా కాకుండా, ఒకే సారి చేయాలని తద్వారా పరిమితంగా వున్న ఇన్‌స్పెక్టర్లపైన పనిభారం తగ్గుతుందని తెలిపింది. అంటే కార్మిక సంక్షేమం దృష్టితో ఉన్న చట్టాలన్నింటిని నీరుగార్చాలని చెప్పడమే. (పేజి 78)

(21) ప్రపంచ బ్యాంకు చేపట్టిన "డూయింగ్ బిజినెస్" రిపోర్టు ప్రకారం 189 దేశాల్లో భారత్ 142వ స్థానంలో వుందన్నది. విచిత్రమేమిటంటే 2014లో 140వ స్థానంలో వున్నదల్లా 2015కు మరో రెండు స్థానాలు దిగజారిపోగా, 2017కల్లా ఏకంగా 50వ స్థానానికి ఎగబాకడం అజెండాగా పెట్టుకున్నామని నివేదికలో పేర్కొనడం హాస్యాస్పదం.

(22) సింగిల్ విండో విధానం ఒక్క పంజాబ్‌లో మాత్రమే పూర్తిస్థాయిలో అమలు జరుగుతోందని, అన్ని రాష్ట్రాల్లో కూడా దీనిపై నిర్దిష్ట కాల వ్యవధిలో అనుమతులిచ్చేలా విధానాలు రూపొందించాలని పేర్కొంది. (పేజి 22)

(23) భూమి రికార్డులు డిజిటైజ్ చేయాలని, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో జోనల్ స్థాయి వరకు ప్రణాళికలు రూపొందించాలని పేర్కొంది. (పేజి 32)

(24) డిజిటైజ్ చేసిన భూమి రికార్డులు సబ్ రిజిస్టార్ ఆఫీసు, రెవెన్యూ ఆఫీసులు, మున్సిపల్ ఆఫీసుల్లో అందుబాటులో వుండాలని పేర్కొంది. ఈ మూడు డేటా బేస్‌ల ఇంటిగ్రేషన్ ఇంకా మన దేశంలో జరగాల్సే వుందని పేర్కొంది. ప్రధానంగా మున్సిపల్ స్థాయిలో ఇంటిగ్రేషన్ విషయంలో చాలా వెనకబడ్డామనీ, మహారాష్ట్ర, రాజస్థాన్‌లోనే మూడు విభాగాల ఇంటిగ్రేషన్ పూర్తయిందని పేర్కొంది. ఏ.పి.తో సహా 11రాష్ట్రాల్లో రెవెన్యూ, రిజిస్టార్ కార్యాలయాల డేటాబేస్ ఇంటిగ్రేట్ అయ్యాయి. (పేజి 38)

(25) కార్మిక చట్టాలకు సంబంధించిన సంస్కరణల అమలులో జార్ఖండ్ మొదటి స్థానంలో వుండగా ఏ.పి నాల్గవ స్థానంలో వుందని చెప్పింది. (పేజి 50, పేరా 3.4)

(26) పన్నుల సంస్కరణల విషయంలో కర్నాటక మొదటి స్థానంలో వుండగా ఏ.పి.ది రెండవ స్థానం (పేజి68)

(27) ఆంధ్రప్రదేశ్ ఏడు సంస్కరణలను అమలు చేసిందని, వాటిలో నాలుగు (1) పన్నులు, (2) భూమి, (3) రిజిస్ట్రేషన్, (4) సింగిల్ విండో కాగా, మూడు కార్మిక చట్టాలకు సబంధించినవేనని చెప్పడం గమనార్హం.

= = = =